క్లుప్తంగా

మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రొద్దుటూరు : ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని మస్టర్ పాయింట్ల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మాన్ మాట్లాడుతూ అనంతపురంలో ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులపై అక్రమ కేసు పెట్టి డ్యూటీ నుంచి తొలగించాలని అధికారులు నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. గుంటూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు పద్మజను జనసేన కార్పొరేట్ దూషించడం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో కొన్ని మున్సిపాలిటీల్లో అధికారులు తీరు మారలేదని విమర్శించారు. కార్పొరేట్‌పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

జీఎస్టీ సంస్కరణలతో మహిళా సాధికారత

చాపాడు : ప్రభుత్వం నిత్యావసర సరుకులు, సామగ్రి జీఎస్టీ ధరల తగ్గించడంతో మహిళా సాధికారతకు తోడ్పడుతుందని డిప్యూటీ ఎంపీడీఓ హరినాథ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి జీఎస్టీ తగ్గుదలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రకాల నిత్యవసర సరుకులు, గృహ ఉపకరణాలు, స్కూటర్లు, కార్లపై జీఎస్టీ చాలా వరకు తగ్గించారన్నారు. తద్వారా ఆర్థిక భారం తగ్గిందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలన్నారు. గ్రామాల్లో మహిళలకు జీఎస్టీ తగ్గుదలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రామానుజం, వెలుగు ఏపీఎం శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక

మైదుకూరు : పట్టణంలోని ప్రభుత్వ శాఖా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సోమవారం గ్రంథాలయ నిర్వాహకుడు జి.మనోహర్ రావు తెలిపారు. గ్రంథాలయ సంస్థ ఉన్నతాధికారుల ఆదేశంతో నిర్వహించిన ఈ ఎన్నికలో కమిటీ అధ్యక్షుడిగా జె.లక్షుమయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్.రామకృష్ణ, ఇ.చెన్నారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా టి.రామ్మోహన్, కోశాధికారిగా పి.ఓబన్న, సభ్యులుగా రాజా, ఎస్.రామిరెడ్డి, బీపీ సుబ్బారెడ్డి ఎన్నికయ్యారని తెలిపారు.

దుస్తుల పంపిణీ

కాశినాయన : మండలంలోని వరికుంట్ల ఎస్టీ కాలనీ మహిళలకు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకుని సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవాసాలకు, నాగరికతకు దూరంగా అడవులకు దగ్గరగా నివసిస్తూ కనీస అవసరాలకు నోచుకోని ఈ కాలనీ వాసులకు తమ సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. పిల్లలను అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని వారికి సూచించారు.

పుస్తకాల పంపిణీ

మండలంలోని రెడ్డికొట్టాల ఎస్టీ కాలనీ రామాలయంలో ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు సోమవారం మన్నూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మన్నూరు రామ్మోహన్‌రెడ్డి పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు.

సులభతరంగా పన్నుల వ్యవస్థ

మైదుకూరు : పన్నుల వ్యవస్థ మరింత సులభతరంగా మారిందని జీఎస్టీ అధికారి చక్రా నాయక్ పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుపై సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జీఎస్టీ తగ్గింపుపై ముద్రించిన కరపత్రాలను అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారి చక్రానాయక్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల వ్యవస్థను మరింత సులభతరంగా, పారదర్శకంగా పన్ను చెల్లించేవారికి లబ్ధి చేకూర్చే విధంగా మార్చిందని పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కేవీ శ్రీధర్ నాయుడు, పరిపాలన అధికారి ఎ.నాగేంద్ర బాబు, డిప్యూటీ ఎంపీడీఓ ఫ్లోరెన్స్ ఫీబీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య వార్షిక మహాసభ

బి.కోడూరు : మండల కేంద్రమైన బి.కోడూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఏపీఎం సంజీవరాజు ఆధ్వర్యంలో 18వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ సునీల్‌కుమార్, శ్రీనిధి ఏపీఎం నరసింహులు, ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ అనిల్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం సంజీవరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామ సమాఖ్యలో మహాసభలు నిర్వహించి అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారిని ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సభలో మండల సమాఖ్య అధ్యక్షురాలుగా కె.గురులక్ష్మి, కోశాధికారిగా కె.జ్యోతి, కార్యదర్శిగా సావిత్రమ్మలను ఎన్నుకున్నారు. సభలో సీసీలు జిలాని, పీటర్, రత్నమ్మ, అకౌంటెంట్ నరసయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో సరస్వతీదేవి


ప్రొద్దుటూరు కల్చరల్: రాజరాజేశ్వరిదేవి ఆలయంలో చదువుల తల్లి


మైదుకూరులో శ్రీభీమేశ్వరస్వామి ఆలయంలో సరస్వతీదేవిగా అమ్మవారు


బద్వేలు అర్బన్: భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అలంకారంలో స్వామివారు


ప్రొద్దుటూరు కల్చరల్: చెన్నకేశవస్వామి ఆలయంలో సరస్వతీదేవి అలంకారం


దువ్వూరు: అమ్మవారిశాలలో సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు


ప్రొద్దుటూరు కల్చరల్: అమ్మవారిశాలలో భక్తుల సందడి


వీణాధారిణి.. విద్యా ప్రదాయిని

దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని పట్టణంలోని అన్ని ఆలయాల్లో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో నెమలి వాహనంపై కొలువుదీరి భక్తులకు అమ్మవారు కన్నుల విందు చేశారు. రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో సరస్వతీదేవిగా అమ్మవారిని అలంకరించారు. శివాలయం, చెన్నకేశవస్వామి, రాజరాజేశ్వరిదేవి ఆలయం, సత్యనారాయణస్వామి ఆలయం, మోడంపల్లె పెద్దమ్మతల్లి ఆలయం, వెంకటేశ్వర్లపేట చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులను కటాక్షించారు.

–ప్రొద్దుటూరు కల్చరల్


దువ్వూరు: అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దంపతులు


నరసాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో సరస్వతీదేవి


పోరుమామిళ్లలో సరస్వతీదేవి అలంకారంలో వాసవీమాత


కలసపాడు: సరస్వతీదేవి అలంకారంలో కటాక్షించిన అమ్మవారు


ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో సరస్వతీదేవి


బ్రహ్మంగారిమఠం: దుర్గాదేవి అలంకారంలో ఈశ్వరీమాత


వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గురుమోహన్ కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

గ్రామ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : పార్టీ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం సాయంత్రం ప్రొద్దుటూరు మండల పరిధిలోని గ్రామ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు కమిటీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ కమిటీలే ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. పార్టీ పట్ల ఆసక్తి ఉన్నవారందరినీ కమిటీలో చేర్చుకోవాలని, ఎవరిని బలవంతంగా చేర్చుకోవద్దని మండల నాయకులకు సూచించారు. గ్రామ కమిటీలు ఏర్పాటు తర్వాత మాజీ సీఎం జగన్ సంతకంతో కూడిన గుర్తింపు కార్డును మంజూరు అందిస్తామని పేర్కొన్నారు. ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీ రాజారాంరెడ్డి, గోపవరం ఉపసర్పంచ్ రాఘవేంద్రారెడ్డి, తాళ్లమాపురం సర్పంచ్ మాచిరెడ్డి కొండారెడ్డి, దొరసానిపల్లె ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, చౌడూరు సర్పంచ్ చంద్రుడు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంతోనే బలమైన కుటుంబం

కలసపాడు : మహిళల ఆరోగ్యంగా ఉంటేనే శక్తివంతమైన కుటుంబం తయారవుతుందని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.రంతు అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం ఎస్. రంతు, మండల అధ్యక్షురాలు బి.నిర్మలదేవి, స్థానిక సర్పంచ్ శివలీల, వైద్యాధికారులు డాక్టర్ శైలజ, డాక్టర్ సాయితేజ్ ప్రారంభించారు. అనంతరం ఆరోగ్యవంతమైన మహిళలు శక్తివంతమైన కుటుంబం అనే నినాదంతో అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని స్టాల్స్‌ను సందర్శించారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్, బ్యాంకు సిబ్బంది ముగ్గురు క్షయ వ్యాధిగ్రస్తులకు టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో పోషకాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణులకు పౌష్టికాహారం, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యాధికారులు వివరించారు. ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.ఎ.రవి నరసింహం, ప్రసూతి వైద్యురాలు డాక్టర్ అఖిల, కంటి వైద్య నిపుణులు శ్రీకృష్ణదేవరాయలు, చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మౌనిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటసుబ్బమ్మ, హెల్త్ ఎడ్యుకేషనల్ అధికారి ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

'అల్లాడుపల్లె'ను అభివృద్ధి చేయాలి


ప్రమాణ స్వీకారం చేస్తున్న వీరనారాయణ యాదవ్

చాపాడు : అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని అల్లాడుపల్లె శ్రీవీరభద్ర స్వామి దేవస్థాన సన్నిధిలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం ధర్మకర్త మండలి చైర్మన్‌గా పెరుగు వీరనారాయణ యాదవ్, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థానం భూములు, స్థలాలు ఆక్రమణ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.చైర్మన్ వీరనారాయణ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కుమార్‌రెడ్డి, ఈఓ శంకర్ బాలాజీల ఆధ్వర్యంలో ధర్మకర్త మండలి చైర్మన్ కమిటీ సభ్యులుగా ఆర్.వీరారెడ్డి, జీసీ వీరారెడ్డి, బి.జగన్నాథరెడ్డి, వి.నరేంద్ర వర్మ, ఓం మహేశ్వర్‌రెడ్డి, డి.పావని, కె.ఆదిలక్షుమ్మ, పి.పార్వతి, పి.చెన్నమ్మ, వి.గురమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు. కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ గురివిరెడ్డి, నీటిపారుదల సంస్థ డైరెక్టర్ అన్నవరం సుధాకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సమ్మెలోకి వైద్యులు.. ఇబ్బందుల్లో రోగులు

- సీజనల్ వ్యాధులతో సతమతం
- వైద్యులు లేక వెనుతిరుగుతున్న రోగులు


డాక్టర్ లేకపోవడంతో రోగులకు వైద్యం చేస్తున్న నర్సు

దువ్వూరు : ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు పేదల పాలిట శాపంగా మారాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం వైద్యుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. గత్యంతరం లేక సోమవారం నుంచి వైద్యులు సమ్మె బాట పట్టారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మెబాట పట్టారు. వైద్యులు సమ్మెలోకి వెళ్లడంతో ఆస్పత్రికి వస్తున్న రోగులు ఇబ్బందులు పడుతున్నారు. వైద్యం కోసం పీహెచ్‌సీలకు, వీహెచ్‌సీలకు వస్తున్న రోగులకు నర్సులు తాత్కాలికంగా మందులు ఇచ్చి పంపిస్తున్నారు. డాక్టర్లు లేకపోవడంతో సరైన వైద్య సేవలు అందక రోగులు వెనుతిరిగి వెళుతున్నారు. సీజనల్ వ్యాధులు, జ్వరాలు విజృంభిస్తున్న తరుణంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో పల్లెవాసులు వైద్యం కోసం ఇబ్బంది పడుతున్నారు. సమ్మెలో ఉన్న వైద్యులను సంప్రదించగా ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

వైద్య సేవలు బంద్

ప్రొద్దుటూరు రూరల్ : మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వైద్యాధికారులు సేవలు బంద్ చేసి నిరసన తెలిపారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలను నిలిపివేశారు. ఎమర్జెన్సీ కేసులు మాత్రమే వైద్యాధికారి డాక్టర్ హనీఫ్‌బాబా సేవలు అందించారు. దీంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. పదోన్నతులు కల్పించాలని, 104 సంచార చికిత్స అలవెన్స్‌లు, నోషనల్ ఇంక్రిమెంట్లు, జీఓ నంబర్ 99 ద్వారా కోత విధించిన ఇన్ సర్వీస్ పీజీ కోటా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

'అభివృద్ధిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించలేదు'

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి, సమస్యలపై ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించలేదని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఇర్ఫాన్ బాషా విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అసెంబ్లీలో ప్రధానంగా ఎరువులు, పోలీసుల వ్యవహారాలపై మాత్రమే స్పందించారన్నారు. అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు పూర్తయినా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదని ప్రజలు విమర్శిస్తున్నారన్నారు.

సంక్షేమాన్ని వదిలేసి ప్రతీకారంతో పాలన

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం
- ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ


డిజిటల్ బుక్ క్యూఆర్‌కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి పగలు, ప్రతీకారాలతో పాలన సాగిస్తోందని, కూటమి ప్రభుత్వ పాలనలో అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా ఉండేందుకే వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ తీసుకువచ్చారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. స్థానిక నెల్లూరు రోడ్డులోని మున్సిపల్ చైర్మన్ వ్యక్తిగత కార్యాలయం ఆవరణలో సోమవారం డిజిటల్ బుక్ క్యూఆర్‌కోడ్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వైఎస్సార్‌సీపీ నాయకులను, కార్యకర్తలను, సోషల్ మీడియా యాక్టివిస్టులను, మీడియా ప్రతినిధులను అక్రమ కేసులు పెట్టి వేధించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. టీడీపీ రెడ్‌బుక్ అరాచకాల బారిన పడిన ప్రతిఒక్కరికి వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

శ్రీరామరక్షగా డిజిటల్ బుక్

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ రెడ్‌బుక్ పాలనతో అన్యాయానికి గురైన వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు శ్రీరామరక్షగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, పీఆర్‌ఆర్‌డీ మాజీ సలహాదారు పి.నాగార్జునరెడ్డి అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతోందని మండిపడ్డారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు మల్లేశ్వర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సి.బాషా, రామకృష్ణారెడ్డి, హనుమంతరెడ్డి, సుదర్శన్, జెడ్పీటీసీలు పోలిరెడ్డి, ముత్యాలప్రసాద్, మున్సిపల్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కేశవరెడ్డి, అల్లాబకాష్, అనుబంధ విభాగాల జిల్లా నాయకులు రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, మల్లికార్జునరెడ్డి, చిత్తారాజశేఖర్‌రెడ్డి, పుత్తా శ్రీరాములు, చెన్నయ్య, కృష్ణారెడ్డి, సునీల్, మౌలాలి, షఫి, పుల్లయ్య పాల్గొన్నారు.

సత్వర న్యాయం అందేలా చూడాలి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎ.చంద్రమోహన్ అధ్యక్షతన నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు అవసరమైన కుల ధ్రువీకరణపత్రాలు సకాలంలో అందించడంతో పాటు సంబంధిత పోలీసు అధికారులు కేసును వీలైనంత త్వరగా విచారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. తహసీల్దారు ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీఓ రామనాథరెడ్డి, సీఐలు లింగప్ప, క్రిష్టయ్య, జెడ్పీటీసీలు దావీదు, ముత్యాలప్రసాద్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సి.నారాయణ, పార్థసారథి పాల్గొన్నారు.

ఎంవీఆర్‌కు ఘన నివాళి


మాజీ ఎమ్మెల్యే ఎంవీఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మల్లేల ఉమ, మురళీధర్‌రెడ్డి

ప్రొద్దుటూరు : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవీ రమణారెడ్డి 4వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం రాయలసీమ వ్యాయామ విద్య కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంవీ రమణారెడ్డి పెద్ద కుమారుడు మల్లేల మురళీధర్‌రెడ్డి, కళాశాల చైర్‌పర్సన్ మల్లేల ఉమ, నాయకులు గుమ్మట మయ్య, ఎంపీటీసీలు గోపాల్, బాషా, నాయకులు ప్రతాప్‌రెడ్డి, భీముడు పాల్గొన్నారు.

అన్నదానం

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవీ రమణారెడ్డి 4వ వర్ధంతిని సందర్భంగా ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండ్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాణదాత సంస్థ చైర్మన్ సునీల్, కార్యదర్శిరాజు, కొర్రపాడు వేణు, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, న్యాయవాది సుమంత్ కుమార్ పాల్గొన్నారు.

స్వర్ణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రొద్దుటూరు : స్వర్ణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో బంగారు షాపుల్లో సుమారు 5 వేల మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. బంగారం ధరలు పెరగడం వల్ల కార్మికులకు పని లేకుండా పోయిందని పేర్కొన్నారు. కార్మికులు కుటుంబాలను పోషించుకోవడానికి అప్పులు చేయాల్సి వస్తోందని వాపోయారు. గతంలో చేనేత పనులు లేక బంగారు పనుల్లోకి వచ్చి పనులు చేసుకుంటున్నారన్నారు. ఇప్పుడు ఆ పనులు కూడా కోల్పోయారని, ప్రభుత్వం బంగారు పని చేసే కార్మికులను గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం ఏరియా కార్యదర్శి శేఖర్, డీవైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నడింపల్లె మున్సిపల్ హైస్కూల్ 2000-01 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రొద్దుటూరు : పాతికేళ్ల తర్వాత నడింపల్లె మున్సిపల్ హైస్కూల్‌లో 2000-01 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు స్థానిక శ్రీచక్ర ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

దోమలను నియంత్రించాలి

ప్రొద్దుటూరు : మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణయ్యకు సీపీఎం ఏరియా కార్యదర్శి శేఖర్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో దోమలు ఎక్కువ అవడంతో ప్రజలు అనారోగ్యం బారినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

అన్నదానం

ప్రొద్దుటూరు : అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివోహం అన్నప్రసాద సేవాసంఘం ఆధ్వర్యంలో అన్న దానం చేశారు. సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మురుకూటి సూర్యనారాయణరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించామన్నారు.